క్లుప్తంగా

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

రామడుగు: రామడుగులో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు గురువారం పాలాభిషేకం చేశారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 17వ విడత నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవడంతో.. వారు మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షుడు సింగసాని మల్లేశం, నాయకులు పూరెల్ల శ్రీకాంత్‌గౌడ్, ఎడవెల్లి రాం, కారుపాకల అంజిబాబు, ఎడవెల్లి లక్ష్మణ్, కనకరాజ్, జయంత్, శ్రీనివాస్, శివకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి సన్మానం



బండి సంజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

రామడుగు: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను గురువారం మండల బీజేపీ నాయకులు కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, బొమ్మకంటి భాస్కరాచారి, జగదీశ్వరాచారి, లక్ష్మణ్, శ్రీనివాసాచారి, మల్లేశం, జిన్నారం విద్యసాగర్, సునీల్, నరేంద్రాచారి పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



రామకృష్ణను అభినందిస్తున్న క్లబ్ సభ్యులు

గన్నేరువరం: లయన్స్ క్లబ్ మండల కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలోని క్లబ్ భవనంలో ఎన్నుకున్నారు. క్లబ్ జిల్లా రెండో గవర్నర్ బద్రిశం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడిగా బూర రామకృష్ణ, కార్యదర్శిగా జీల ఎల్లయ్య, కోశాధికారిగా తెల్ల భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. వాలెటి శ్రీనివాస్ రావు, సరళ, బొడ్డు సునీల్, గంప వెంకన్న, బూర శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మోహన్, వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలి

ఇల్లందకుంట: కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బండి సంజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా మండలకేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ దర్శనానికి శుక్రవారం రానున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి బండి సంజయ్‌కు ఘనస్వాగతం పలకాలని కోరారు.



సింగిరెడ్డి తిరుపతిరెడ్డి

కొనసాగుతున్న వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న అధికారులు

తిమ్మాపూర్: జిల్లాలో స్కూల్ బస్సులతోపాటు వాహనాల తనిఖీలను రవాణా శాఖ అధికారులు కొనసాగిస్తున్నారు. ఫిట్‌నెస్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న బస్సులను సీజ్ చేస్తున్నారు. గురువారం నిర్వహించిన తనిఖీల్లో పది బస్సులపై కేసులు నమోదు చేసినట్లు డీటీసీ పురుషోత్తం తెలిపారు. ఇందులో ఒక స్కూల్ బస్సు, ఏడు ట్యాక్స్ చెల్లించని వాహనాలు, రెండు ఇతర వాహనాలున్నట్లు వివరించారు.

కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

రామడుగు: మండలంలోని వరద కాలువ నుంచి యూటీ–2 కాలువ నిర్మాణం పనులను గురువారం అధికారులు ప్రారంభించారు. గంగాధర మండల పరిధిలోని నాగిరెడ్డిపూర్ పరిధిలోని వరద కాలువ నుంచి రామడుగు మండలం షానగర్ గ్రామం నుంచి యూటీ –2 కాలువ నిర్మాణం పనులను ప్రారంభించారు.



జరుగుతున్న కాలువ పనులు





ఇటు చూడరు.. పట్టించుకోరు

- మానేరు కరకట్టపై ఏపుగా పెరిగిన సర్కారు తుమ్మలు
- సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన బెంచీలు ధ్వంసం
- ఇరిగేషన్ అధికారుల చర్యలు శూన్యం



రోడ్డు వెంట ఇరువైపులా పెరిగిన చెట్లు



ధ్వంసమైన సిమెంట్ బెంచీలు

తిమ్మాపూర్: మానేరు జలాశయం అందాలు వీక్షించేందుకు, కరకట్టపై మార్నింగ్, ఈవినింగ్ వాక్ చేసేవారు సేద తీరేందుకు నీటిపారుదల శాఖ అధికారులు కట్ట పొడవునా 50 సిమెంటు బెంచీలు ఏర్పాటు చేశారు. అయితే వాటిని పట్టించుకునే వారు లేకపోవడంతో చాలా వరకు ధ్వంసమయ్యాయి. ఇక కట్టపై వాకింగ్ చేయడానికి, వాహనాలు వెళ్లడానికి వీల్లేకుండా పిచ్చిమొక్కలు, సర్కారు తుమ్మలు ఏపుగా పెరిగాయి. వాటిని తొలగించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో మానేరు అందాలు చూసేందుకు వస్తున్న సందర్శకులు నీటిపారుదలశాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సేదతీరే అవకాశం లేక..

కట్టపై సేదతీరే అవకాశం లేకపోవడంతో చాలా మంది సందర్శకులు జలాశయంలోకి దిగుతున్నారు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు నీటిలోపడి చనిపోతున్నారు. మరోవైపు డ్యాంలోకి దిగకుండా పర్యవేక్షించే సిబ్బందిని నియమించాల్సి ఉండగా ఆ దిశగా ఎవరూ చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలామంది కార్లతో డ్యాంలోకి వెళ్తున్నారు. పోలీసులతోపాటు సంబంధిత అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. ఇటీవల కరీంనగర్‌కు చెందిన విజయ్ కుటుంబంతో జలాశయం చూసేందుకు వచ్చి ఫొటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు కూతురు నీటిలో పడిపోగా కాపాడేందుకు నీటిలోకి దూకిన విజయ్ కూతుర్ని కాపాడి తను ప్రాణాలు కోల్పోయాడు. సందర్శకుల రక్షణ, డ్యాం కట్టపై పిచ్చి మొక్కల తొలగింపుపై ఎస్సారెస్పీ ఈఈ నాగభూషణంను వివరణ కోరగా లష్కర్ల కొరత ఉందని తెలిపారు. త్వరలో పిచ్చిమొక్కలు, తుమ్మలను తొలగిస్తామని సిమెంట్ బెంచీలు సరిచేస్తామని చెప్పారు. కానీ కొంతమంది ఆకతాయిలు, వీక్షకులు ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని వినోదం కోసం రావాలి తప్పా ఇలాంటి చర్యలు చేయకూడదని తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూర్: విద్యార్థులను అభినందిస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పోచంపల్లి మోడల్ స్కూల్‌ను గురువారం సందర్శించారు. పాఠశాలలో వసతులను పరిశీలించారు. ముందుగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడారు. విద్యార్థుల సూచన మేరకు డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. 2023–24 సంవత్సరానికి ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన నలుగురు విద్యార్థులను అభినందించారు. ఎంపీపీ ముద్దసాని సులోచన, ఎంపీడీవో నర్సయ్య, డీఎంహెచ్‌వో సుజాత, డీపీవో రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: లక్ష్మీపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే సత్యనారాయణ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లా వైద్యాధికారి సుజాత, ఎంపీపీ సులోచన, డాక్టర్ బియాబని, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

తిమ్మాపూర్: కొత్తపల్లి సాయిరాం గార్డెన్స్‌లో ఈనెల 25న నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఎమ్మెల్యే సత్యనారాయణ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేళాను నియోజకవర్గంలోని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యోగా డేలో అందరూ పాల్గొనాలి



సంజయ్‌తో తిమ్మాపూర్ నాయకులు

తిమ్మాపూర్: పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత వివిధ మండలాల పర్యటన సందర్భంగా ముందుగా తిమ్మాపూర్ మండలంలో పర్యటిస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారని మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు. కేంద్ర మంత్రిగా మొదటిసారి కరీంనగర్ వచ్చిన ఆయనను తిమ్మాపూర్ మండల బీజేపీ కార్యకర్తలు గురువారం ఆయన నివాసంలో కలిశారు. వివిధ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున మండలాలవారీగా కార్యకర్తలను కలవలేకపోతున్నానని పేర్కొనట్లు చెప్పారు. యోగాతో భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని, ప్రధాని మోదీ పిలుపుమేరకు కార్యకర్తలు, ప్రజలతో కలిసి శుక్రవారం నిర్వహించే యోగా దినోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, మండల కార్యదర్శి మాడిశెట్టి వెంకటేశం, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, తొర్తి సంతోష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కంది రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జాడి రవళి, చింతల సంపత్‌రెడ్డి, వెలుగు మధు, రేగూరి సుగుణాకర్, సింగిరెడ్డి పవన్‌సాయిరెడ్డి, పాటకుల చొక్కయ్య, మామిడి రాజు, ఆరెల్లి అన్వేష్, మాడిశెట్టి సత్యనారాయణ, గట్టు రాజు, మహేశ్ తదితరులున్నారు.

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుల ఎన్నిక



సుధాకర్



మాధవ్

చిగురుమామిడి: చిన్నముల్కనూర్‌లో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా కయ్యం సుధాకర్ ఎన్నికయ్యారు. గురువారం సంఘం కార్యాలయం ఆవరణలో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. డైరెక్టర్లుగా పైడిపెల్లి సతీశ్, పందిపెల్లి శ్రీనివాస్, జెట్టి తిరుపతి, మకుటం శ్రీనివాస్, బూస బాలయ్య, పైడిపెల్లి లక్ష్మి, కయ్యం రవి, మల్లయ్య, మధుసూదన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. రూట్ సూపర్‌వైజర్ అప్పాల మల్లయ్య, సెక్రటరీ జెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

సుందరగిరి గ్రామానికి అమ్లెట్ గ్రామమైన బంజేరుపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా గుండెకారి మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాల కేంద్రం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులు మాధవ్‌నే రెండోసారి ఎన్నిక చేసినట్లు రూట్ సూపర్‌వైజర్ అప్పాల మల్లయ్య తెలిపారు. డైరెక్టర్లు గంథం బక్కయ్య, అశోక్, రమేశ్, శ్రీనివాస్, చంద్రయ్య, తాడం రాజయ్య, రాజు, జనార్దన్ పాల్గొన్నారు.

షిరిడీ సాయినాథ్ ఆలయ వార్షికోత్సవం



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ దంపతులు

చిగురుమామిడి: పీచుపల్లి గ్రామంలోని షిరిడీ సాయినాథ ఆలయంలో 16వ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం అర్చకుడు గంగు నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గణపతి నవగ్రహ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని దాదాపు 20 మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గడ్డం మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, జగ్గారెడ్డి, దంచనోజు రమేశ్ చారి, యాల్ల జనార్దన్‌రెడ్డి, పీచు మల్లారెడ్డి, రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మహేందర్, చంద్రశేఖర్, రమేశ్ పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న హెచ్ఎం రాజిరెడ్డి

చొప్పదండి: పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి డి.శ్రీరుతిక్ నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యాడు. హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి, గణితం ఉపాధ్యాయురాలు కె.సమత విద్యార్థిని అభినందించారు. తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన అమరగాని సాయి స్నేహిత, ఆసంపల్లి గౌతమ్, పెరుమాండ్ల స్ఫూర్తి, గజ్జల కీర్తన ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కోల రమేశ్ తెలిపారు.

గుంతలు పూడ్చాలని వినతి



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న స్థానికులు

చొప్పదండి: పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతున్న చోట గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగి పలువురు మృతిచెందారని, వెంటనే అధికారులు గుంతలు పూడ్చి ప్రయాణికులను కాపాడాలని కోరుతూ స్థానిక ప్రజలు గురువారం మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతి పత్రం అందించారు. ఆరు నెలలుగా పనుల్లో నిర్లక్ష్యం కొనసాగడం, ఆగిపోవడంతో రోడ్డు మధ్యలో నిర్మించిన డివైడర్ ఇరుగ్గా మారగా.. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను కూడా పూడ్చకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. పెద్దెళ్ళి అనిల్ తదితరులున్నారు.

కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

జమ్మికుంట: కారు ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం.. హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన కర్నకంటి రాజేశ్వర్ రావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం ఇల్లందకుంట మండలం కనగర్తిలో విధులు ముగించుకొని ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పట్టణంలో రైల్వేగేటు రోడ్డులోని మూలమలుపు వద్ద హనుకొండకు చెందిన వెంకన్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజేశ్వర్‌రావుకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రాజేశ్వర్‌రావు కూతురు కర్నకంటి ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

వీణవంక: మండలంలోని ఘన్ముక్కులలో ఇటవల పలువురు మృతిచెందగా బాధిత కుటుంబాలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు. మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, నల్ల కొండాల్‌రెడ్డి, చదువు జయపాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, సమ్మిరెడ్డి, రషీద్, సలీం, మోహన్‌రెడ్డి, ప్రశాంత్, సంపత్‌రెడ్డి ఉన్నారు.

ఇసుక డంపులు సీజ్.. జేసీబీ స్వాధీనం



తిమ్మాపూర్: మండలంలోని రేణికుంట శివారులో అక్రమంగా నిల్వ చేసిన మూడు ఇసుక డంపులు, లోడ్‌తో వెళ్తున్న మరో మూడు ఇసుక ట్రాక్టర్లను గురువారం సీజ్‌చేసినట్లు ఎల్ఎండీ ఎస్సై బెల్లం చేరాలు, ఆర్ఐ అక్బరొద్దీన్ తెలిపారు. గన్నేరువరం శివారు గుండ్లపల్లి సమీపంలో టాస్క్ ఫోర్ సీఐ గోపతి రవీందర్ ఆధ్వర్యంలో జేసీబీ, లారీని పట్టుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ తరలించారు.

నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలి



ఇల్లందకుంట: విద్యార్థికి అల్బెండజోల్ మాత్ర వేస్తున్న వైద్యుడు



శంకరపట్నం: విద్యార్థినికి మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది



అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

ఇల్లందకుంట: మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని 18 గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీ పాఠశాలల్లో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా 19 ఏళ్ల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేసినటు ఆరోగ్యకేంద్రం వైద్యుడు తులసీదాస్ తెలిపారు. చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. కార్యక్రమంలో డా. కల్యాణ్, సీహెచ్‌వో బి.శ్యామల, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, ఏఎన్ఎం లు సునీత, స్వప్న, రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. డాక్టర్ శ్యాంప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఎంపీటీసీ కవిత, సీహెచ్‌వో భానుప్రసాద్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి: ప్రతి ఒక్క విద్యార్థితో అల్బెండజోల్ మాత్రలను మింగించాలని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి కోరారు. చిగురుమామిడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఎంపీడీవో మధుసూదన్, సూపర్‌వైజర్ హాజీబాబా, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

వీణవంక: మండలంలోని చల్లూరు ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శ్రీకీర్తన ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ప్రభాకర్ హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

జమ్మికుంట: చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మున్సిపల్ పరిధి, మండలంలోని గ్రామాల్లో వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కాకతీయ ఈటెక్నో స్కూల్‌లో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, పెద్దంపల్లిలో ఎంపీపీ మమత పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మాత్రలు వేసుకోని విద్యార్థులకు ఈనెల 27న వేయనున్నట్లు వైద్యులు తెలిపారు. వైద్యులు చందన, బిందు, సంధ్యారాణి, మహోన్నత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు రత్నాకుమారి, అరుణ, స్వరూప, సదానందం, వైద్యసిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామడుగు: ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే మంచి ఆరోగ్యం కలిగి ఉంటారని ఎంపీపీ జవ్వాజీ హరీశ్ తెలిపారు. గోపాల్‌రావుపేట, గుండి, రామడుగు పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈవో వేణుకుమార్, ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బొమ్మరవేని తిరుమల, వైద్యాధికారి, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐఐటీ పుస్తకాలు అందజేత



రామడుగు: పుస్తకాలు అందిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రామడుగు: రామడుగు జిల్లాపరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ వారు ఐఐటీ పుస్తకాలను అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఐఐటీలో సీటు సాధించి ఉన్నతమైన ఉద్యోగాలను సాధించే అవకాశముంటుందన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు కెప్టెన్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, ఇనుగుర్తి రమేశ్, కోట సత్యం, పచ్చునూరి సురేందర్, జోగినపల్లి రఘునందన్‌రావు, ప్రధానోపాధ్యాయులు పద్మజ, నోడల్ అధికారి కన్నం రమేశ్ పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శరత్‌బాబు మాట్లాడుతూ.. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులుండగా, తెలుగు మీడియం, ఇంగ్లిష్ మీడియంలలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు.

మంచినీటి బావిలో చెత్తాచెదారం



చెత్తతో నిండిన బావి

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో వినియోగంలోలేని మంచినీటి బావిలో చెత్తాచెదారం వేస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతోంది. గతంలో బావి నీటిని ప్రజలు నిత్యావసరాలకు వాడుకునేవారు. ప్రస్తుతం నీటిని వినియోగించకపోవడంతో గ్రామస్తులు చెత్తాచెదారం వేస్తున్నారు. బావి పక్కనుంచి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు దుర్గంధం భరించలేకపోతున్నారని, బావిలో చెత్తవేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

తిమ్మాపూర్: రామకృష్ణకాలనీలో గంగాభవాని ఆలయం నుంచి పొరండ్లకు వెళ్లే రోడ్డు పక్కనే కూరెళ్ల కుమారస్వామి అనే రైతు తన వ్యవసాయ పనుల కోసం త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌తో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన విద్యుత్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాఠశాల చెంత ప్రమాదం..

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాల రెండో అంతస్తులో తరగతి గది కిటికీ పక్కనే తేనెతెట్టె ఉంది. దీంతో తేనెటీగలు తరగతి గదిలోకి వస్తున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. తేనెటీగలు పిల్లలపై దాడి చేయకముందే దానిని తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆదివారంలోగా తొలగిస్తామని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

